**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 13.10.2024 సమయం 1905 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాస్ ద్వారా గత మూడేళ్లలో మౌలిక సదుపాయాల రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు.**

**2. మూడు ఆఫ్రికా దేశాల్లో పర్యటించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు బయలుదేరి వెళ్లారు.**

**3. విపత్తులు సంభవించే ప్రమాదాన్ని తగ్గించే విధంగా అవగాహన పెంచేందుకు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా విపత్తు రిస్క్ తగ్గింపు దినోత్సవం పాటిస్తున్నారు.**

**4.మహిళల టీ- 20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో భారత్ కీలకమైన మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో ఇంకొద్దిసేపట్లో తలపడనుంది.**

PM-GATISHAKTI: ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ మూడేళ్లు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా మన దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని ఆయన అన్నారు. గతి శక్తి పథకం వల్ల మల్టీ మోడల్

కనెక్టివిటీ గణనీయంగా పెరిగిందని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని మరింత సమర్థవంతంగా, వేగంగా సాధించగలుగుతున్నామని చెప్పారు. వివిధ భాగస్వాముల మధ్య ఎటువంటి ఇబ్బంది లేకుండా సమీకరణ సాధించడం వల్ల లాజిస్టిక్స్ రంగం మరింత పటిష్టమై, జాప్యం జరగకుండా అనేకమందికి కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని మోడీ చెప్పారు. గతి శక్తితో దేశం వికసిత భారత్ లక్ష్యం సాధించేందుకు వేగంగా ముందుకు సాగుతుందని, దీనివల్ల ప్రగతి, ఔత్సాహిక పారిశ్రామిక స్ఫూర్తి, సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు. ప్రజలు వస్తువులు సేవల సమర్థవంతమైన రవాణా కోసం 2021 సంవత్సరంలో, ఇదే రోజున ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ ప్రారంభించారు. దీనివల్ల చివరి వరకు కనెక్టివిటీ పెంచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం అనే లక్ష్యాలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టారు. 44 కేంద్ర మంత్రిత్వ శాఖలు, 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ప్రణాళికకు అమలుకు భాగస్వాములయ్యేలాగా ఈ బృహత్ ప్రణాళికను రూపొందించారు. దీనివల్ల వివిధ మంత్రిత్వ శాఖల కింద 15 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే 208 భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా ఒక మైలురాయి చేరుకున్నారు. ఈ పథకం కింద అమలు చేస్తున్న జాతీయ లాజిస్టిక్స్ విధానం ద్వారా లాజిస్టిక్స్ కయ్యే ఖర్చులు తగ్గించి లాజిస్టిక్స్ ప్రదర్శన సూచి ర్యాంకింగ్ను 2030 నాటికి మొదటి 25 దేశాల్లో చేరడం లక్ష్యంగా నిర్దేశించారు.. మౌలిక సదుపాయాలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రణాళికకి సంబంధించిన డేటాను ప్రభుత్వ భాగస్వాములకు కూడా అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

DAY PREZ-VISIT: మూడు ఆఫ్రికా దేశాల్లో పర్యటించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు బయలుదేరి వెళ్లారు. అల్జీరియా మోరిటానియా మాలావి విదేశాల్లో పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ఈ ఉదయం బయలుదేరారు. అల్జీరియా రాజధాని అల్జీర్స్ కి రాష్ట్రపతి భారత కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు చేరుకుంటారు. భారత రాష్ట్రపతి ఈ దేశాల్లో పర్యటించిన ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన చారిత్రాత్మక ప్రాముఖ్యత సంతరించుకుంది భారత్ జి 20 అధ్యక్ష బాధ్యతల సమయంలో ఆఫ్రికన్ యూనియన్ కు జి 20 కూటమిలో శాశ్వత సభ్యత్వం కల్పించిన ఏడాది తరువాత రాష్ట్రపతి పర్యటన జరుగుతోంది తన పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక సమావేశాలు భారతీయ సంతతితో సమావేశాలు నిర్వహించి రాష్ట్రపతి పరస్పర ప్రయోజనకరమైన అంశాలపై చర్చలు జరుపుతారు ఈరోజు నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్రపతి అల్జీరియా సందర్శిస్తారు అల్జీరియా అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ త్రిభునే తో ఆమె సమావేశం జరుపుతారు భారత అల్జీరియా ఆర్థిక వేదిక సదస్సుఉద్దేశించి ఆమె ప్రసంగిస్తారు రెండవ దశలో 16 అక్టోబర్ నుంచి మారిటానియా సందర్శించే రాష్ట్రపతి ఆఫ్రికా యూనియన్ లో అధ్యక్ష బాధ్యత వహిస్తున్న మారిటానియాలో సమావేశాలు నిర్వహిస్తారు ఆదేశ అధ్యక్షుడిని కలిసిపోవడంతో పాటు భారతీయ సంతతికి చెందిన వారితో కూడా ఆమె సమావేశం అవుతారు తన పర్యటనలో చివరి భాగంలో రాష్ట్రపతి 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రపతి మలవి సందర్శిస్తారు మలావి నాయకత్వంతో ద్వైపక్షక చర్చలతో పాటు కీలకమైన వాణిజ్య పారిశ్రామిక నాయకత్వంతోను ప్రవాస భారతీయులతో కూడా ఆమె సమావేశాలు జరుపుతారు. రాష్ట్రపతి పర్యటన

వల్ల ఆఫ్రికా దేశాలతో భారత సంబంధాలు మరింత పటిష్టమవుతాయని భావిస్తున్నారు.

WB-JUNIOR DOCTORS STRIKE:

-కోల్కతాలోని ఆర్ జి కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఒక జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య కేసుకి సంబంధించి పది పాయింట్ల డిమాండ్ పత్రంతో పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్ల సంఘటనకు చెందిన ఏడుగురు డాక్టర్లు ఇంకా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. నిరసన ప్రదర్శన చేస్తున్న డాక్టర్లలో ఒకరిని అస్వస్థత కారణంగా ఆసుపత్రిలో ఐసీయూలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. మరొక డాక్టర్ కూడా నిన్న రాత్రి అస్వస్థతకు గురైనట్లు పోలీసులు చెప్పారు. నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లకు సంఘీభావంగా డాక్టర్ల సంయుక్త వేదికకు చెందిన సీనియర్ డాక్టర్లు కూడా 48 గంటల పాటు విధులకు హాజరుకారాదని నిర్ణయించారు. అయితే వారు అత్యవసర వైద్య సేవలను యధాతథంగా కొనసాగిస్తారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పశ్చిమ బెంగాల్ విభాగం కూడా ఈ రోజు నిరాహార దీక్ష నిర్వహిస్తోంది. ఆర్ జి కార్ బాధితురాలి తల్లిదండ్రులు కూడా నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు మమతా బెనర్జీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్ల సంఘటన చేస్తున్న సమ్మెకి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంతా మజుందార్ చెప్పారు.

**CCPA-OLA**: ఓలా వాహనాలను వినియోగించే వినియోగదారులు రిఫండ్ మొత్తాన్ని తమకు ఇష్టమైన పద్ధతిలో పొందే విధంగా ఒక యంత్రాంగాన్ని అమలులోకి తీసుకురావాలని కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ ఓలా సంస్థని ఆదేశించింది. ఒక ఫిర్యాదును పరిష్కరించే ప్రక్రియలో భాగంగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, రిఫండ్ ఇచ్చే మొత్తం నేరుగా తమ బ్యాంకు ఖాతాలో జమ కావాలా లేదా కూపన్ కావాలా అనే విషయంలో ఎంపిక చేసుకునే అధికారం వినియోగదారులకు ఉందని వినియోగదారుల రక్షణ సంస్థ స్పష్టం చేసింది తన వేదికపై బుక్ చేసుకున్న అన్ని ఆటో ప్రయాణాలకు బిల్లు, రసీదు లేదా ఇన్వాయిస్ ఇవ్వాలని కూడా ఓలా ని ఆదేశించారు. దీనివల్ల ఓలా సేవలలో మరింత పారదర్శకత జవాబుదారీతనం వస్తాయని భావిస్తున్నారు.

DISASTER RISK REDUCTION DAY: ఈరోజు ప్రపంచవ్యాప్తంగా విపత్తు రిస్క్ తగ్గింపు దినోత్సవం పాటిస్తున్నారు. విపత్తుకి గల ప్రమాదాన్ని తగ్గించే విధంగా అవగాహన పెంచేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పటిష్టమైన భవిష్యత్తుకు తదుపరి తరానికి సాధికారత అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. విపత్తులను కనీస స్థాయికి తగ్గించి విపత్తు రహిత భవిష్యత్తు కోసం యువజనులకు సాధికారత కల్పించడం పై ఈ ఇతివృత్తం దృష్టి సారిస్తోంది . ఈ అవగాహన కలిగించడంలో విద్యాసంస్థల పాత్ర గురించి ప్రత్యేకంగా చర్చిస్తున్నారు. పిల్లలు విద్య ద్వారా ఈ విషయంలో అవగాహన పొంది విపత్తులు వచ్చిన సందర్భంలో తమ కుటుంబాల్లో సమాజాల్లో రక్షణ కల్పించే వారిగా తయారు కావాలన్నది ఈ దినోత్సవం లక్ష్యం.

MHA-UNITED NATIONS DAY: ఈనెల 24వ తేదీన యునైటెడ్ నేషన్స్ దినోత్సవం సందర్భంగా అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు విభాగాలు, రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ముఖ్యమైన భవంతుల పైన జాతీయ త్రివర్ణ పతాకంతో పాటు యునైటెడ్ నేషన్స్ పతాకాన్ని కూడా ఆవిష్కరించాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేస్తూ రాష్ట్రపతి భవన్, ఉపరాష్ట్రపతి నివాసం, పార్లమెంట్ భవనం, సుప్రీంకోర్టు భవనం, రాజ్ భవన్లు, శాసనమండలి శాసనసభ భవనాలు హైకోర్టుల పైన యునైటెడ్ నేషన్స్ పతాకాన్ని ఆరోజు ఆవిష్కరిస్తారని తెలియచేసింది.

WB-DURGA IMMERSION: పశ్చిమ బెంగాల్లో ఈరోజు విజయదశమి సందర్భంగా దేవి విగ్రహాల నిమజ్జనం పూర్తయింది. గంగానది ఘాట్లతో సహా ముఖ్యమైన నదులు చెరువుల వద్ద గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. విగ్రహాల నిమజ్జనం కోసం విస్తృతంగా ఘాట్లను అలంకరించారు. నది ట్రాఫిక్ పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో ఉత్తర చౌబీస్ పరగణా జిల్లాలోని తాకీ లో భారత బంగ్లాదేశ్ సంయుక్త నిమజ్జన కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకున్నారు. ఇచ్చామతి నదిలో జరిగే ఈ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా సరిహద్దు భద్రతా దళం, బంగ్లాదేశ్ సరిహద్దు భద్రతా దళం శాంతిభద్రతలను కాపాడేందుకు కలిసి పనిచేస్తున్నాయి.

**FPI**: అక్టోబర్ మాసంలో విదేశీ పెట్టుబడిదారులు మన దేశంలో ఈక్విటీ మార్కెట్ల నుంచి 58 వేల 711 కోట్ల రూపాయలను ఉపసంహరించారు ఇజ్రాయిల్ ఇరాన్

మధ్య పోరాటం ముడి చమురు ధరల్లో పెరుగుదల, చైనా మార్కెట్ మరింత పటిష్టం కావడం నేపథ్యంలో పెట్టుబడిదారులు మన దేశం నుంచి నిధులు ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది అంతకుముందు సెప్టెంబర్ లో 9 నెలల్లోనే అత్యధికంగా 57,724 కోట్ల రూపాయలను విదేశీ పెట్టుబడిదారులు మన దేశంలో ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డిపాజిటరీల గణాంకాలు వెల్లడిస్తున్నాయి భూ రాజకీయ పరిణామాలు భవిష్యత్తులో వడ్డీ రేట్లు మొదలైన అంశాలు ఈక్విటీ మార్కెట్లలో సంస్థాగత పెట్టుబడిదారులను ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు.

**IMD - RAINFALL WARNING**: రానున్న నాలుగు రోజుల్లో తమిళనాడు పుదుచ్చేరి కరెకల్ కేరళ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. గుజరాత్ కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మరాట్వాడా ,మధ్యప్రదేశ్ విదర్భ ఛత్తీస్గడ్ లో కూడా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయి. బీహార్ జార్ఖండ్ పశ్చిమ బెంగాల్ సిక్కిం ఛత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఒడిశా అస్సాం మేఘాలయ రాష్ట్రాల్లో మిగిలిన ప్రాంతాల నుంచి కూడా నైరుతి రుతుపవనాలు వెనుతిరిగాయని వాతావరణ శాఖ తెలియజేసింది. రానున్న రెండు రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి కూడా నైరుతి రుతుపవనాల తిరోగమనం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.
REV LEBANON DEATH TOLL: లెబనాన్ తమ పైన 90 రాకెట్లు, క్షిపణులు దాడి చేసిందని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలియచేశాయి. రెండు డ్రోన్ల సహాయంతో తమ ఈ క్షిపణులను అడ్డుకున్నామని ఇజ్రాయిల్ తెలియచేసింది. ఈ దాడుల్లో

ఇంతవరకు ఎవరు గాయపడ్డట్లు ప్రాణ నష్టం జరిగినట్లు తెలియరాలేదని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలిపాయి. మరోపక్క గత నెల నుంచి లెబనాన్ పై ఇజ్రాయిల్ దాడులు జరపడంతో ఇంతవరకు 1645 మంది మరణించారని లెబనాన్ఆ రోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**REV. WOMEN'S T20 WC CRICKET-1800 HRS.**: మహిళల టీ 20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో భారత్ కీలకమైన మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో ఇంకొద్దిసేపట్లో తలపడనుంది. టోర్నమెంట్ చివరి అంకంలో గ్రూప్ మ్యాచులు దాదాపుగా ముగుస్తుండడంతో భారత క్రీడాభిమానులు ఈ రోజు మ్యాచ్ పై ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే న్యూజిలాండ్ తో పరాజయం పాలైన భారత జట్టు ఈరోజు తప్పనిసరిగా ఆస్ట్రేలియాతో గెలవాల్సి ఉంటుంది భారత్ పరాజయం పాలైతే నెట్ రన్ రేట్ ఆధారంగా సెమీఫైనల్కు జట్టుని ఎంపిక చేస్తారు గ్రూప్ A లో న్యూజిలాండ్ రెండవ సెమీఫైనల్ స్థానం కోసం భారత్తో పోటీపడుతోంది రెండు జట్లకు ఇంతవరకు నాలుగు పాయింట్లు లభించగా నెట్ రన్ రేట్ ఆధారంగా న్యూజిలాండ్ భారత్ కంటే వెనుకబడి ఉంది మరొక మ్యాచ్లో షార్జాలో ఈ సాయంత్రం గ్రూప్ బి లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో స్కాట్లాండ్ ని ఓడించింది. 110 పరుగుల విజయ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఇంకా 10 ఓవర్లు మిగిలి ఉండగానే సాధించింది. గ్రూప్ బి లో ఇంగ్లాండ్ అగ్ర స్థానంలో ఉండగా వెస్టిండీస్ మూడవ స్థానంలో సౌత్ ఆఫ్రికా రెండో స్థానంలో నిలిచాయి.

PM-GATISHAKTI: The Prime Minister Narendra Modi has lauded the completion of three years of PM GatiShakti National Master Plan stating that the initiative has emerged as a transformative in revolutionizing India’s infrastructure. In a social media post, Mr. Modi said that GatiShakti has significantly enhanced multimodal connectivity, driving faster and more efficient development across sectors. He added that the seamless integration of various stakeholders has led to boosting logistics, reducing delays, and creating new opportunities for several people. The Prime Minister also said that with Gati Shakti, the country is adding speed to fulfill the vision of a Viksit Bharat and it will encourage progress, entrepreneurship, and innovation. PM Gati Shakti National Master Plan was launched on this day in 2021 to transform the country’s infrastructure by providing seamless and efficient connectivity for the movement of people, goods, and services, while enhancing last-mile connectivity and reducing travel time. The plan has incorporated 44 Central Ministries and 36 States and Union Territories in the planning and execution of infrastructure projects. This initiative has achieved a milestone by assessing 208 big-ticket infrastructure projects worth over 15 lakh crore rupees of various ministries. The National Logistics Policy under this scheme aims to reduce logistics costs, improve India's Logistics Performance Index (LPI) ranking to be among the top 25 countries by 2030, and promote data-driven decision-making. The government is also considering providing access to non-government users for the data relevant to the planning of the infrastructure and developmental activities.

DAY PREZ-VISIT: President Droupadi Murmu departed for a three nation visit to Algeria, Mauritania and Malawi this morning. This will be the first ever visit by the President of India to the three African nations and comes a year after the African Union was made a permanent member of G 20 during India’s Presidency.

During her visit, President Droupadi Murmu will hold bilateral meetings and interact with Indian diaspora. A report from our correspondent covering President's visit. President Droupadi Murmu emplaned for the capital city of Algeria, Algiers this morning as part of her 3 nation visit. The President is scheduled to reach the Algiers today later in the evening around 9 pm India time. During the three day visit in Ageria, President Droupadi Murmu will hold bilateral meetings with the President of People Democratic Republic of Algeria Abdelmadjid Tebboune and other major leaders. The President will also visit important cultural and historical sites of Algeria like Maqam Echahid, the martys memorial where she will be laying the wreath. The President will also visit the , Roman Ruins, Mausoleum and Hamma Garden. President is also scheduled to address the India-Algeria Economic Forum. On the second leg of the visit, President Droupadi Murmu will visit Mauritania on 16th and in the final leg of her visit, President will visit Malawi from from 17th to 19th. During the visit to these countries, the President is scheduled to hold bilateral meetings with the leadership and I will also interact with key trade and industry leaders and the Indian diaspora.

WB-JUNIOR DOCTORS STRIKE: Seven protesting doctors from West Bengal Junior Doctors' Front WBJDF are still on hunger strike at a central Kolkata Mancha with a 10-point demands in connection with the brutal rape and murder at R G Kar Medical College and Hospital recently. One of the protesting doctors Aniket Mahato was admitted to the CCU of R G Kar Medical College and Hospital on Thursday night after getting seriously ill. His physical condition is said to be stable now. Another protesting doctor Anushtup Mukherjee fell ill at central Kolkata mancha last night and has been admitted at Calcutta Medical College and Hospital. Meanwhile, among the two protesting junior doctors in

North Bengal, one doctor, Alok Verma's condition had deteriorated yesterday and he was admitted to North Bengal Medical College and Hospital. Only one doctor is now on hunger strike there. In support and solidarity with the protesting junior doctors, senior doctors from Joint Platform of Doctors JPD, West Bengal have decided to go on a 48-hour cease-work from 6AM tomorrow. Emergency services will be kept outside the programme. West Bengal unit of Indian Medical Association is observing a symbolic hunger strike programme today. Parents of the R G Kar victim are also observing a 'no-cook' day. BJP state president Sukanta Majumdar said, West Bengal BJP extends its full support to the Junior Doctors' Front in their agitation against the Mamata Banerjee Govt.

WB-DURGA IMMERSION: In West Bengal, immersion of idols has begun on Bijoya Dashami today after the end of the Durga Puja. Some idols of household pujas were immersed yesterday also. Administration has made security arrangements at the ghats of important rivers and ponds for the immersion. Ghats of the Ganges, including Baje Kadamtala ghat, Doi ghat, Judgers ghat, Ahiritola ghat, Bagbazar ghat and Ratan babu ghat have been decked up for idol immersion. River traffic police have been patrolling the area to avert any accident. In West Bengal, people thronged in Taki, North 24 parganas to watch the Indo - Bangladesh joint immersion programme on the river Ichhamati. Besides, BSF and BGB, police have been deployed to maintain law and order situation. However, a good number of big budget idol of Kolkata bound Puja pandals will be immersed on Tuesday after taking part in the carnival.

**FPI**: Foreign investors turned net sellers in October, withdrawing shares worth 58,711 crore rupees in the month so far owing to

escalating conflict between Israel and Iran, a sharp rise in crude oil prices, and the strong performance of the Chinese market. The outflow followed a nine-month high investment of 57,724 crore rupees in September. Since June, Foreign Portfolio Investors (FPIs) have consistently bought equities, after withdrawing 34,252 crore rupees in April-May. Data with the depositories showed that overall, FPIs have been net buyers in 2024, except for January, April, and May. Looking ahead, global factors such as geopolitical developments and the future direction of interest rates will play a crucial role in determining the flow of foreign investments into the Indian equity markets, say experts. According to the data, FPIs made a net withdrawal of 58,711 crore rupees from equities between October 1 and 11.

**CCPA-OLA**: The Central Consumer Protection Authority (CCPA)

has directed ride-hailing platform, Ola, to implement a mechanism that allows consumers to choose their preferred method of refund. The CCPA has asked the company to develop a way for consumers, during the grievance redressal process, to choose their preferred mode of refund, either directly to their bank account or via coupon. Ola has also been instructed to provide consumers with a bill, receipt, or invoice for all auto rides booked through its platform. The recommendations are likely to ensure greater transparency and accountability in its services.

DISASTER RISK REDUCTION DAY: The International Day for Disaster Risk Reduction is being observed across the globe today. The day aims to raise awareness and promote a culture of disaster reduction and risk awareness around the world. The theme for this year is Empowering the next generation for a resilient future. This theme highlights the role of education in

protecting and empowering youth for a disaster-free future. The primary focus of this year is to empower children through education and equip them to protect themselves and become agents of change in their families and communities.

MHA-UNITED NATIONS DAY: The Ministry of Home Affairs has requested all central departments and administrations in states and Union territories to fly United Nations Flag along with the national tricolour atop all important buildings in the country on 24th October this month to mark United Nations Day. The directive issued by the Ministry states that the United Nations Flag is not to be flown on the Rashtrapati Bhawan, Vice-President's House, Parliament House, Supreme Court building, Raj Bhawans, Raj Niwases, or buildings housing Legislative Councils, Legislative Assemblies, and High Courts across the country.

REV LEBANON DEATH TOLL: The Israel Defense Forces yesterday reported that about 90 rockets and missiles were fired into the country and most of them were launched from Lebanon was intercepted along with two drones. Some launches were aimed at Haifa Bay, including the port cities of Haifa and Akko, while others targeted the Galilee region. According to Israeli army no casualties were reported. On the other hand, As per the Lebanon's Health Ministry, at least 1,645 people have been killed since Israel escalated attacks on Lebanon last month.

WOMEN'S T20 WC CRICKET-1705 HRS: In the Women's T20 Cricket World Cup, In a Group-A match, India will clash with Australia at Sharjah at 7.30 p.m. As the group stages of the tournament enter fag end, Indian fans will be keeping keen eye on today's match. Having already lost to New Zealand, India cannot afford another loss against Australia today. In case of a defeat for India, the net run-rate could have the final for the

semifinal way. In Group A, New Zealand are in a race with India for the second semi-final spot. Both teams have four points each. Although New Zealand trail India on the basis of net run-rate. in a Group-B match at Sharjah Scotland set a target of 110 runs for England Opting to bat first, Scotland scored 109 runs losing six wickets in the allotted 20 overs. In reply, England were _____ for _____ in _____ overs when reports last came in. In Group B, South Africa Dominating the points table with 6 points while West Indies stands at second with 4 points. In Men's Cricket, the first T20 International between Sri Lanka and the West Indies will also be played at Dambulla today. The match is scheduled to begin at 7 p.m.